నేడు పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

నవతెలంగాణ -మహబూబ్ నగర్

పదోతరగతి, ఇంటర్మీడియట్,ఎంసెట్,నీట్‌లలో అత్యంత ప్రతిభ కనబరచిన పద్మశాలి విద్యార్థినీ, విద్యార్థులకు 2023 – 24 విద్యా సంవత్సరానికి ప్రతిభా పురస్కారాలను సోమవారం అందజేయనున్నట్లు తెలంగాణ పద్మశాలి ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (టిపోపా) జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బోగం నాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రాఖీ పండుగను పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనిలో గల అయ్యప్పగుట్టపై వెలిసిన శ్రీ శివమార్కండేయ స్వామి దేవాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో ఈ పురస్కారాలను అందజేయనున్నట్లు వారు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
సోమవారం | ఆగస్టు 19. 2024 | www.navatelangana.com

నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్‌లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ- మహబూబ్ నగర్

మొయినాబాద్‌లో ఆదివారం నిర్వహించిన 2వ నేషనల్ కరాటే చాంపియన్ షిప్‌లో మహబూబ్‌నగర్ పట్టణంలోని చెందిన హమ్మింగ్ బర్డ్స్ స్కూల్ కి చెందిన విద్యార్థులు పతకాలు సాధించినట్లు జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే దూ ఇండియా వీవీపీ బ్లాక్ బెల్ట్ ఆర్గనైజేషన్ చైర్మన్ సయ్యద్ అశ్వాక్ తెలిపారు.విద్యార్థులు సత్యనారాయణ ,సాత్విక్ ఆయా కటాస్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. విద్యార్థు లను అశ్వాక్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిం చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ మాస్టర్ లక్ష్మణ్ నాయక్ , మాస్టర్ అన్వార్ పాల్గొన్నారు.



ఫోటో 8

దాశరథి“కాగడా”ను అందిపుచ్చుకోవడమే అసలైన నివాళి

- ప్రసిద్ధ కవి నందిని సిధారెడ్డి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

సమాజం కోసం దాశరథి వెలిగించిన కవిత్వ కాగడా నిరంతరం వెలుగుతూనే ఉంటుందని... దాన్ని వెలిగిస్తూ, కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే అసలైన నివాళి అని ప్రసిద్ధ కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ నందిని సిధారెడ్డి ఆకాంక్షించారు. మహబూబ్ నగర్లోని వాగ్దేవి జూనియర్ కళాశాల సమావేశ మందిరంలో ఆదివారం తెలంగాణ సాహితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన “మహాకవి దాశరథి సాహిత్యం-సమాలోచన” కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తరతరాలకు మరువలేని అమూల్య తెలుగు సాహిత్యాన్ని దాశరథి సృజిన్చారని ఆయన కొనియాడారు.అప్పటి నిజాం పాలనకు వ్యతిరేకంగా కలం ఎక్కుపెట్టినందుకు జైల్లో బంధిస్తే, అక్కడా గోడలపై బొగ్గుతో ..' ఓ నిజాం పిశాచమా కానరాడు నిన్ను బోలిన రాజు ఎన్నడేని' అంటూ నిరసనను ప్రకటించిన దమ్మున్న కవి దాశరథి అని ఆయనను కొనియాడారు. తన జీవితంలో ఎన్ని నిర్బంధాలు ఎదురైనా నిరసన కవిత్వాన్ని వినిపించిన నికార్సయిన కవి దాశరథి అని ఆయన ప్రశంసించారు.తెలంగాణ తల్లి కన్జాతవల్లిగా, కోటి రతనాల వీణగా కొనియాడిన మొదటి కవి దాశరథేనని ఆయన అన్నారు. తెలుగు భాషను నిరసించిన నిజాం కాలంలో దానిపై పట్టు సాధించి, అధికారతను సాధించిన గొప్ప కవి దాశరథి అని ఆయన ప్రశంసించారు.అనంతరం దాశరథి సాహిత్యంపై నిర్వహించిన కవి సమ్మేళనాన్ని కొప్పోలు యాదయ్య నిర్వహించగా, ఉమ్మడి జిల్లాలకు చెందిన పలువురు కవులు తమ కవిత గానాన్ని వినిపించారు. ఎంవిఎస్ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకురాలు సుభాషిని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్ధన, డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా.పరిమల్, వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజేత వెంకటరెడ్డి, ప్రధానోపాధ్యాయులు బాదేపల్లి వెంకటయ్య గౌడ్, కాళిదాసు, తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు ఖాజా మైనద్దీన్, కార్యదర్శి ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. గాయని పద్మావతి ఆలపించిన దాశరథి గీతాలు అందర్నీ అలరించాయి.

దివిటిపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



మెడికల్ స్టూడెంట్ పీజీ రెండో సంవత్సరం చదువుతున్న ట్రైనీవైద్యురాలి మృతికి నిరసనగా దివిటిపల్లి డబుల్ బెడ్ రూమ్‌లలో శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ అభివృద్ధి ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, సలహాదారులు రాఘవేందర్ గౌడ్ నాయకులు గడ్డమిది గోపాల్ మాట్లాడుతూ కళాకాశాలోని ఆర్ జి కార్ మెడికల్ కళాశాల లో పీజీ రెండవ చదువుతున్న జూనియర్ డాక్టర్ పైన అత్యాచారం చేసి చంపినా వ్యక్తిని తక్షణమే ఉరితీయాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి ఐక్య వేదిక అధ్యక్షులు సురేందర్ రెడ్డి, నాయకులు సంజయ్,శేషిహాజీ, సంగీత,వందన,శ్రీలత, మునిర ఆసియా బేగం, భాస్కర్,నిఖిల్,సుప్రజ,రూత్విక్ ,సంధ్య, నర్సమ్మ, రాజేశ్వరి ,లక్ష్మమ్మ, సుమన్, యువతీ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చాంపియన్‌షిప్ పోటీలలో సత్తా చాటిన మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ విద్యార్థులు



నవతెలంగాణ- జడ్చర్ల

2వ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో సత్తా చాటిన మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ విద్యార్థులు ఆదివారం మొయినాబాద్ ఫైర్ఫాక్స్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన రెండవ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలను మాస్టర్ మల్లేష్ యాదవ్ మెమోరియల్ కప్ పేరుతో చీఫ్ ఆర్గనైజర్ మాస్టర్ సుధాకర్ నిర్వహించారు. దీనిలో గంగాపూర్ గ్రామానికి చెందిన మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ విద్యార్థులు జోత్స్న, అఖిల్ ,స్ఫూర్తి, శ్రీలత,రామ్ సాయి, కిరణ్, ధనుష్ లు కటాస్ విభాగంలో పాల్గొని బంగారు పతకాలు సాధించినట్లు అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్ తెలిపారు. జాతీయస్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థులకు అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్, శివ కుమార్ యాదవ్,రవికుమార్,సాయి యాదవ్,శ్రీనివాస్,సాయి యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

కరాటే పోటీలలో కింగ్ షోటాఖాన్ విద్యార్థుల విజయం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

హైదరాబాద్ మహానగరంలోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన 35వ జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిఫ్ పోటీలలో కింగ్ షోటాఖాన్ కరాటే విద్యార్థులు విజయకేతనం ఎగురవేసినట్లు మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రి తెలిపారు. ఈ పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి మహారాష్ట్ర కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్, ఒడిస్సా ఉత్తర ప్రదేశ్ వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థినిలు దాదాపు 2000 విద్యార్థులు పాల్గొన్నట్లు వారు వెల్లడించారు. ఈ పోటీలకు పట్టణానికి చెందిన కింగ్‌షోటాఖాన్ కరాటే డూ ఇండియాకి చెందిన విద్యార్థి విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ కనపరిచి బంగారు వెండి పతకాలతోపాటు ఓవరాల్ ఛాంపియన్‌షిఫ్‌ని కైవసం చేసుకున్నట్లు క్లబ్బు ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. వీరిలో అండర్ 12 సంవత్సరాల కటస్ విభాగంలో మహమ్మద్ సాబీర్ పాషా బ్రౌన్ బెల్ట్ బంగారు పతకం అండర్ 14 సంవత్సరాల కటాస్ విభాగంలో సుఫియన్ అలీ బ్లూ బెల్ట్ బంగారు పతకం బాలికల విభాగంలో అండర్ 12 సంవత్సరాల కాతస్ విభాగంలో ఆయేషా బేగం బ్లూ బెల్ట్ బంగారు పతకం ఉమ్మ ఖిజెరా బేగం , గ్రీన్ బెల్ట్ బంగారు పతకం మరియాబేగం ఆరంజ్ బెల్ట్ బంగారు పతకం హఫ్సా బేగం సిల్వర్ మెడల్, అస్మత్ ఫాతిమా సిల్వర్ మెడల్ సాధించారు, అండర్ 10 సంవత్సరాల కాటస్ విభాగం లో ఆమన్ అలీ మెరూన్ బెల్ట్ బంగారు పతకం అండర్ 11 సంవత్సరాల కతాస్ విభాగంలో సయ్యద్ కాజా నా బిల్ ఎల్లోబెల్ బంగారు పతకం నిఖిల్ సిల్వర్ మెడల్ సాధించారు .ఈ సందర్భంగా ఆర్గనైజర్ ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథుల చేత విద్యార్థులం దరినీ అభినందిస్తూ ఫౌండర్ జాంగిర్ పాషా ఖాద్రి గారిని మెమోటోలతో వారిని సత్కరించారు.సందర్భంగా ఛాంపియన్ ఆర్గనైజర్ నవీద్ బియబాని నగేష్ , సయ్యద్, ఆమ్జాద్ హుస్సేన్ ,హస్మి ,జహీరుద్దీన్, సయ్యద్ అక్రమ్ , హుస్సేనీ, గోపన్న ,మహమ్మద్, అబ్దుల్ నబీ, పాల్గొని వారిని ప్రత్యేకంగా అభినందించారు.



ప్రేమకు చిహ్నాం రాఖీ

- రాఖీతో మానవ సంబంధాల మెరుగుదల
- రాఖీల సందడిలో అన్నచెల్లెళ్లు,అక్క తమ్ముడు
- రాజకీయ నాయకులు ప్రజల మధ్య హడావుడి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రక్షాబంధన్ వేడుకలకు సమయం ఆసన్నమైంది. ఈ పండుగ అన్నా చెలెళ్ళు, తమ్ముడు అక్కల మధ్య బంధాన్ని, అనురాగాన్ని, ప్రేమను తెలుపుతుంది.ఈ పండుగలో అక్కా, చెల్లెల్లు అన్నలు, తమ్ముల మణికట్టుకు రాఖీలు కడతారు. రాఖీ వారి దీర్ఘాయుష్షు, సంతోషాన్ని సూచిస్తుంది. అలాగే అన్నలు చెల్లెళ్లకు బహుమతులు ఇస్తూ ఆమెకు ఎప్పుడూ అండగా, రక్షణగా ఉంటానని మాటిస్తారు. ఈ ఏడాది రాఖీ రోజున తోబుట్టువు లంతా వారి సోదరులకు రాఖీలు కట్టాలని ఏర్పాట్లు చేసుకుం టున్నారు. అయితే ఈ ఏడాది రాఖీ పండుగను జరుపుకునే విషయంలో ఓ సమస్య వచ్చి పడింది. ఏ రోజున రాఖీ పండుగ జరుపుకోవాలి.. ఆగస్టు 30న లేక 31వ తేదీనా..ఏ రోజు జరుపుకోవాలనే విషయంపై సందిగ్ధత ఏర్పడింది.

సాధారణంగా ఈ పండుగను 'రాఖీ లేదా రక్షా బంధన్' అనే పేరుతో పిలుస్తారు.రక్షా బంధన్.. ప్రతి ఏడాది శ్రావణ మాసం పూర్ణిమ తిథి నాడు వస్తుంది. ఈ పండుగ రోజున సోదరీమణులు.. సోదరుల శ్రేయస్సు, దీర్ఘాయువు కోరుతూ.. వారి సోదరుల మణికట్టు చుట్టూ రాఖీలను కడతారు. తెలుగు క్యాలెండర్ ప్రకారం.. రక్షా బంధన్ ప్రతి ఏడాది పౌర్ణమి రోజున జరుపుకుంటూరు. ఈ సారి రక్షా బంధన్ పండుగను భద్రకాలం కారణంగా ఆగస్టు 30, 31 తేదీన రెండు రోజుల పాటు జరుపుకోనున్నారు. రాఖీ పండుగను ఎప్పుడూ కూడా భద్రకాలం లేని కాలంలోనే జరుపుకోవాలి. రక్షాబంధన్ ఆగస్టు 30 న మొదలవుతోంది. ఆగస్టు 30న రాత్రి 9:01 గంటలకు భద్రకాలం ముగుస్తుంది. ఆ తర్వాత రోజు రాఖీ పౌర్ణమి ని ఘనంగా జరుపుకుంటారు.





మహిళా బిల్లును అమలు చేయాలి

రాఖీ పండుగ రోజు ప్రేమ పంచడంతోపాటు మహిళలకు పురుషులతో సమానంగా హక్కులు వస్తేనే మహిళలు గౌరవించబడతారు. ముఖ్యంగా పార్లమెంటులో మహిళా బిల్లును అడ్డుకోవడం సరికాదు. అనేక చట్టాలను తీసుకొస్తున్న బీజేపీ కేంద్రంలో మహిళా బిల్లును ఆమోదింప చేయడంలో ఎందుకు తాత్సారం చేస్తోంది. ఇప్పటికైనా పార్లమెంటులో ఏకగ్రీవంగా మహిళా బిల్లును ఆమోదింప చేసి వారికి రావలసిన న్యాయమైన హక్కులను పొందేలా చేయాలి.

కొండ కింది కవిత పాలమూరు రూరల్
డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి కొండకింది కవిత

రాఖీ పండుగ అనగానే మనకు అక్క తమ్ముళ్లు అన్న చెల్లెలు గుర్తుకు వస్తారు. అన్న ఎంత దూరంలో ఉన్న చెల్లెలు పోయి రాఖీ రోజు చెయ్యి మణికట్టుకు రాఖీని కడతారు. అన్న చెల్లెల తో పాటు అక్క తమ్ముళ్లు సోదర ప్రేమ.తాజాగా రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు సైతం ఘనంగా చేసుకుంటున్నారు.విద్యార్థులు జిల్లా కలెక్టరుకు మహిళలు ప్రజాప్రతినిధులకు రాఖీలు కట్టి విశాల హృదయాలను చాటుకుంటారు. ఇప్పుడు కొత్త ట్రెండు మొదలైంది. రక్షాబంధన్ లో పార్టీలకతీతంగా ప్రభుత్వ ప్రైవేటు వ్యక్తులు ప్రతి ఒక్కరు పాల్గొనడం విశేషం.

రక్షణ కోసం వేడుకలు

మనది పురుషాధిక్య సమాజం. పురుషులు స్త్రీలపై దాడులకు పాల్పడుతుంటారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో పురుషుల నుంచి రక్షణ కోసం వారి నుండి ప్రేమను పంచడం కోసం రాఖీ పండుగను విస్తృతంగా ప్రచారంలోకి తెచ్చిన తెలుస్తోంది. రక్షాబంధన్ విషయంలో అనేక కథలు ఉన్నప్పటికీ ప్రధానంగా మహిళలు పురుషులు మధ్య సోదర సంబంధాలు మెరూ పరచుకోవడానికే విస్తృత ప్రచారం జరిగిందనే విషయం మనకు తెలుసు.

మహిళలకు రక్షణ కల్పించాలి



దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. ముఖ్యంగా పురుషాధిక్య సమాజంలో సమాన హక్కులు రావాలంటే మహిళా బిల్లు రావాలి. రాష్ట్ర శాసన సభకు జరుగుతున్న ఎన్నికల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి.పార్లమెంటు అసెంబ్లీలో సీట్లలో సగభాగం మహిళలు ఉన్నప్పుడే వారి హక్కులు అమలవుతాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మహిళలకు సమాన వాటా కల్పించేందుకు కృషి చేయాలని కోరుతున్నాం.

కందికొండ గీత ఐద్వా రాష్ట్ర నాయకురాలు

సవాళ్లు- ప్రతి సవాళ్లతో రైతులను మరువొద్దు

- ఎలాంటి నిబంధన లేకుండా రెండు లక్షల రుణం మాఫీ చేయాలి
- వ్యక్తిగత రాజకీయాల కోసం సామాన్యులపై కేసులు పెట్టరాదు
- మాజీ మంత్రివర్యులు నాగం జనార్దన్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల తర్వాత ఇప్పటికీ ఇచ్చిన వాగ్దానాలలో సగమైన అమలు చేయలేద,,సవాళ్ల కత్తి సవాళ్ల చేసుకుంటూ రైతుల సంక్షేమాన్ని మరువద్దని, వ్యక్తిగత రాజకీయాల కోసం సామాన్యులపై కేసులు పెట్టరాదని మాజీ మంత్రివర్యులు నాగం జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆయన సొంత నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు గ్యారెంటీ లేకుండా పోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ చేస్తే 31 వేల కోట్లు అవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 15 వేల కోట్లకే పరిమితం చేసిందని ఆయన మండిపడ్డారు. సాంకేతిక కారణాలు చూపి రైతులకు రుణమాఫీ చేయకుంటే వారి ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. గతంలో రైతుబంధు కోసం కేటాయించిన 7వేల కోట్లను ఇప్పుడు రుణమాఫీ కోసం వాడుకోవడం మనం చూస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాలన గాడిలో పడలేదని ఎవరి శాఖలు వారు చూసుకుంటే ఆరోగ్య దాయకమని హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టు నాలుగు ఐదు ప్యాకేజీలో జరిగిన 4500 కోట్ల అవినీతిపై తాగు నివేదిక చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. పక్క రాష్ట్రం భూమి కోల్పోతే డబ్బులు చెల్లించి అయినా సామర్థ్యాన్ని పెంచాల్సిన తుమ్మిడి హట్టి విషయంలో ఎందుకు ముందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. మొదటి నడి కృష్ణాజిల్లాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగడం బాధాకరమన్నారు. ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీగా పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్ తెలంగాణ చీఫ్ అడ్వైజర్ గా ఉంటే తెలంగాణకు ఎలా న్యాయం జరుగుతుందని ఆయన నిలదీశారు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాల్లో పింఛన్ల పెంపు రైతు కూలీలకు 12 వేల ఆర్థిక సహాయం రైతులకు బోనస్ తదితర హామీలను సత్వరమే అమలు చేసి తీరాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ఎమ్మెల్సీగా ఒకే ఇంట్లో ఎంపికై ప్రజల సంక్షేమాన్ని మరిస్తే గుణపాఠం తప్పదని హెచ్చరించారు వ్యక్తిగత స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పేదల మధ్య తాకట్టు పెట్టి ప్రయోజనాలను పొందాలని చూస్తే మునుముందు తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే నాయకులు ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో తిమ్మాజీపేట పాండు, శ్రీశైలం, అర్థం రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

ఢిల్లీని పరిపాలించిన మొగలులను ఎదిరించడమే కాకుండా గోల్కొండ కోటపై తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరవేసిన సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆయన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శేవేంద్రప్రతాప్,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర , సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సిరాజ్ ఖాద్రీ, తది తరులు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మహబూబ్‌నగర్ : సామాజిక రాజకీయ విప్లవ వీరుడు,ఏడు నెలలు గోల్కొండ కోటను ఏలిన మొట్ట మొదటి తెలుగు దీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ సాగర్ అన్నారు..సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి కార్యక్రమాన్ని ఆదివారం పద్మావతి కాలనీలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్ర మంలో జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మి కాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం తదితరులు పాల్గొన్నారు..



జడ్చర్ల:తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ని పురస్కరించుకొని జడ్చర్ల పట్టణం పూలే, అంబేద్కర్



చౌరస్తా లో సర్దార్ పాపన్న గౌడ్‌గారి చిత్ర పటా నికి పూల మాలలు వేసి బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గు పల్లి కృష్ణ యాదవ్, బీజేపీ పార్టీ జిల్లా అధికాం ప్రతినిధి ఎడ్లబాల వర్ధన్ గౌడ్, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, గిరిజన విద్యార్థి సంఘము రాష్ట్ర అధ్యక్షులు రమేష్ నాయక్ కౌన్సిలర్ ఉమా శంకర్ గౌడ్,సీపీఐ(ఎం) నాయకులు, కురుమూర్తి, తెలుగు సత్యయ్య,బీసీసేన నాయకులు, బొల్లెమోని నిరంజన్,సురభివిజయ్ కుమార్, జగన్, నాయకులు బీమ్ రాజ్,గోనెలరాధాకృష్ణ, సీఐటీయూ నాయ కులు వెంకటేష్,నరేందర్ గౌడ్, యాదగిరి, తది తరులు పాల్గొన్నారు.

బాలానగర్ :మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద ఆదివారంపాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మంలో పెద్దరేవెల్లి యాదయ్య గౌడ్మా.జీ ఎంపీపీ యాదగిరి గౌడ్. నేరేళ్లపల్లి సుధాకర్ గౌడ్ పలువురు పాల్గొన్నారు.

రాజాపూర్ : మండల కేంద్రంలో రాజాపూర్ మండల కేంద్రంలో చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన మండల గౌడ్ సంఘం



పెద్దలు, గౌడ్ సంఘం యువజన నాయకులు, నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు ఆనంద్ గౌడ్,కృష్ణయ్య గౌడ్,నారాయణ గౌడ్ ,మల్లేష్ గౌడ్, ఉదేశ్ గౌడ్, శేఖర్ గౌడ్,గంగాధర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్,శ్రీనివాస్ గౌడ్, బాలస్వామి గౌడ్, వెంకటయ్య గౌడ్,శ్రీను గౌడ్,రవీందర్ గౌడ్,గిరి గౌడ్,గంగాధర్ గౌడ్,ప్రవీణ్ గౌడ్,సూరి గౌడ్,ఉదయ్ గౌడ్,బాలా గౌడ్,ఉదయ్ గౌడ్,నరేష్‌గౌడ్,నవీన్ గౌడ్,మహేష్ గౌడ్, రాజేందర్‌గౌడ్,గౌడ్‌సంఘం పాల్గొన్నారు ..

గండీడ్ / మహమ్మదాబాద్ : ఉమ్మడిగండీడ్ మండలంలోని మహమ్మదాబాద్, వెన్నచెడ్ గ్రామంలో సర్వాయి పాపన్న గౌడ సంఘం ఆధ్వర్యం లో 374 వ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల గౌడ సంఘం సభ్యులు ,గ్రామస్తులు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి,ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ రామ్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోపాల్ ,గౌడ సంఘం అధ్యక్షుడు,చంద్రయ్య గౌడ్,దస్తయ్య గౌడ్,రాములు గౌడ్, పులిందర్ రెడ్డి, రాజు గౌడ్ వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ వైఖరి మార్చుకోకపోతే మున్సిపల్ ఆఫీస్‌ను ముట్టడిస్తాం: ప్రజాసంఘాలు



నవతెలంగాణ -జడ్చర్ల

మున్సిపల్ కార్మికుల పోరాటానికి ప్రజాసంఘాల మద్దతు కమిషనర్ వైఖరి మార్చుకోకపోతే మున్సిపల్ ఆఫీసు ను ముట్టడిస్తాం ప్రజా సంఘాల అన్నారు. ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో రౌండ్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, సీఐటయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,మున్సిపల్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర నరసింహులు హాజరై ప్రసంగించారు.కమిషనర్ రాజయ్య వైఖరి మార్చుకొని వెంటనే సమస్యలు పరిష్కరించాలని లేనిచో కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కమిషనర్ రాజయ్య యూనియన్ నాయకులు రావద్దని కార్మికులే తనతో మాట్లాడాలని,చర్చలు చేయా లని చెప్తున్నాడంటే ఆయన అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు.కార్మికులను బెదిరింపులు చేస్తున్నాడని స్పష్టంగా తెలుస్తుందని వారు రౌండ్ టేబుల్‌లో తెలిపారు. కార్మికుల పట్ల వేధింపులకు పాల్పడుతున్న పోస్టులేని వ్యక్తి ఇష్టానుసారంగా వ్యవ వరించడాన్ని, మహిళల ను దుర్భాషలాడడం, అసభ్యంగా ద్వందార్థాలతో మాట్లాడడం వారు తీవ్రంగా ఖండించారు. రౌండ్‌టేబుల్‌కు20 సంఘాల నుంచి నాయకులు ప్రజాసంఘాల తరపున రౌండ్ టేబుల్‌కు మద్దతు తెలిపారు. మాట్లాడుతూ గత 15 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని నిరసనలు ఆందోళన తెలుపుతున్న కార్మికులను పిలిచి సమస్యలు పరిష్కరించాల్సిన కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా యూనియన్ల నాయకులు చర్చలకు రాకూడదని, కార్మికులే మాట్లాడాలని, చర్చలకు పిలవకుండానే పిలిచినా రావడంలేదని అబద్దాలు చెప్పడం సమంజసము కాదన్నారు. కార్మికులు చేస్తున్న పోరాటము ఒక పూట ఎనిమిది గంటల పని ప్రవేశపెట్టాలని ,స్థానిక సమస్యలు పరిష్కరించాలని, పిఎఫ్ డబ్బులు అకౌంట్లో వేయాలని, వేధింపులు ఆపాలన్నారు.22 మంది చనిపోయిన వారి అకౌంట్లో పిఎఫ్ డబ్బులు జమ చేయాలని .ఈ సమస్యలు అడిగిన కార్మికులపై కక్ష సాధింపులకు పాల్పడుతున్న కమిషనర్ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగయ్య హాజరై మాట్లాడుతూ మున్సిపాలిటీలో గ్రామపంచాయతీలో ఎస్సీ,ఎస్టీ బీసీలే అత్యధికంగా పనిచేస్తున్నారని, కమిషనర్ వేధింపులకు పాల్పడడం మానుకోవాలని హెచ్చరించారు. తక్షణమే చర్చలు జరపకపోతే సమస్యలు పరిష్కరించకపోతే పరిణామాలు మరోరకంగా ఉంటాయని హెచ్చరించారు. బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ కార్మికుల పట్ల కమిషనర్ యొక్క వైఖరి మార్చుకోకపోతే ప్రజా సంఘాలన్నీ కలిసి మునిసిపల్ ఆఫీసు ముట్టడి చేపడుతామని మున్సిపల్ కార్మికులు చేస్తున్న సేవలు గుర్తించకుండా వారి సమస్యలు పరిష్కరించకుండా కమిషనర్ రాజయ్య జడ్చర్లలో పనిచేయడం సాధ్యం కాదని ఆయన హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్మికుల పట్ల కమిషనర్ వైఖరి పట్ల తీవ్రంగా మండిపడ్డారు. తక్షణమే ఆయన పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు అంజమ్మ ,శివలీల, యాదమ్మ మాట్లాడుతూ అసభ్యంగా అస్లీలంగా వేధింపులకు పాల్పడుతున్నారని మూత్రానికి కూడా వెళ్లకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అనంతరం గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ నాయక్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పోరాటానికి సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తున్నామని మున్సిపల్ కార్మికుల పట్ల అధికారుల వ్యవహారం సక్రమంగా లేదన్నారు.ఐకెపి వీవోఏల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వశ్య బేగం మాట్లాడుతూ మహిళా కార్మికులను వేధిస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్ నగేష్ ను సస్పెండ్ చేయాలన్నారు. ఆయన పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు భీమ్రాజు ,మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్,యూటీఎఫ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి ఆర్ నరసింహులు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య ,కృష్ణ సాగర్, మహేష్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే..

నవతెలంగాణ- రాజాపూర్ / బాలానగర్

రాజాపూర్ మండలంలోని రాజాపూర్ జే కే ఫంక్షన్ హాల్ నందు చుక్కంపేట గ్రామానికి చెందిన లక్ష్మయ్య – అన్నాయ్య జనార్ధన్ కూతురు పల్లవి వివాహానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి హాజరు.అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ,చైర్మన్ ప్రభాకర్ రెడ్డి , జడ్పీ వైస్ ఛైర్మన్ కోడ్గల్ యాదయ్య బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ,మున్సిపల్ వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు, మూడ డైరెక్టర్స్ హజరైయ్యారు.రాఘవపూర్ గ్రామానికి చెందిన సత్తయ్య వివాహ వేడుకల్లో మాజీఎమ్మెల్యే ఎర్రశేఖర్, అభిమన్యురెడ్డి,మాజీ సర్పంచులు ఎంపీటీసీలు యువకులుపాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
సోమవారం | ఆగస్టు 19, 2024 | www.navatelangana.com

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-వీపనగండ్ల

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ అన్నారు. ఉమ్మడి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో ఆదివారం వైద్య సిబ్బంది, ఏఎల్‌వోటీం ఆధ్వర్యంలో గ్రామంలో పరిసరాలను పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించి రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్, రాజశేఖర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండకపోతే ఈగలు, దోమలు అధికమె అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందన్నారు. దోమ కాటు వల్ల డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి విష జ్వరాల బారిన పడే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సూపర్‌వైజర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి జయంతి

నవతెలంగాణ-ఆత్మకూర్



ఆత్మకూరు పట్టణంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి జయంతి వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు కార్తీక్‌రెడ్డి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద దయాకర్ రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తులసిరాజు, గంగాధర్ గౌడ్, శ్రీనివాసులు, అభిమానులు ఎస్టీడి శ్రీనివాసులు, రామ లక్ష్మా రెడ్డి, తిరుపతయ్య గౌడ్, రాములు, లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీనివాసరావు, మేస్త్రి వెంక టన్న తది తరులు పాల్గొన్నారు.

సామ్రాజ్యవాద దేశాల ఆధిపత్యాన్ని ఎండగట్టాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు అబ్బాస్



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ.అబ్బాస్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

సామ్రాజ్యవాద దేశాల ఆధిపత్యాన్ని ఎండగట్టాలని సీపీఐ(ఎం) సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ.అబ్బాస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేకల ఆంజనేయులు అధ్యక్షతన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సామ్రాజ్యవాదులు అమెరికా, జర్మన్, జపాన్ ప్రపంచ దేశాలపై తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ దేశాల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుతున్నాయన్నారు. కమ్యూనిస్టులు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ శాంతి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాలస్తీనపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని, ప్రపంచ దేశాల మధ్య సోదరభావం ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టాంజనేయులు, డి.బాల్‌రెడ్డి, జిల్లా కమిటీ స భ్యులు మండ్ల రాజు, బాల్యనాయక్, ఆర్యన్ రమేష్, ఎస్.రాజు, అజయ్, సాయిలీల, నందిమల్ల రాములు, వెంకట్ రాములు, ఉమా తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్య నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న బాల్యనాయక్

నవతెలంగాణ-పాన్‌గల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి బాల్య నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని తెల్లరాళ్లపల్లి తండాలో బాబు అధ్యక్షతన సీపీఎం గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బాల్యనాయక్ హాజరై మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయడం ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీ విషయంలో స్పష్టత రాలేదని విమర్శించారు. రైతుల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం రేషన్ కార్డు ఆదారం తీసుకొని రుణమాఫీ చేయడం సరైనది కాదన్నారు. చాలామంది పేదలకు రేషన్ కార్డు లేదని దీంతో వారు రైతులు కాదా అని ప్రశ్నించారు. రేషన్ కార్డు తో సంబంధం లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పోడు భూముల సమస్యను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఆగస్టు ఒకటి నుంచి పదో తేదీ వరకు పానగల్ మండలంలోని అనేక గ్రామాల్లో సీపీఎం బృందం పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించామన్నారు. ఏ గ్రామాల్లో చూసినా నిరుద్యో సమస్య, రైతుల రుణమాఫీలో స్పష్టత లేదని, కార్పొరేషన్ రుణాలు ఇవ్వలేదని పింఛన్లు, ఇండ్లు, వివిధ సమస్యలను సర్వే ద్వారా గుర్తించినట్లు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం మండలు, జిల్లా కేంద్రాల్లో దశలవారీగా ఉద్యమాలు చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

సంతలో సెల్‌ఫోన్ దొంగల చేతివాటం

సతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో ఆదివారం వారాంతపు సంతలో సెల్ ఫోన్ దొంగలు రెచ్చిపోయారు. సంతలో ప్రజలు కూరగాయలు కొనుగోలు చేస్తుండగా దొంగలు వారి జేబులు, బ్యాగుల్లోంచి సెల్‌ఫోన్లు కొట్టేస్తున్నారని బాధితులు పేర్కొంటున్నారు. ఆదివారం దాదాపు నలుగురు ఫోన్లు పోయినట్లు తెలిపారు. జురాలకు చెందిన రాములు, గుంటిపల్లెకు చెందిన ఇద్దరు, నందినల్లకు చెందిన ఒకరు తమ ఫోన్లు పోయినట్లు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

పెచ్చు లూడుతునాయ్..

- శిథిలావస్థలో తరగతి గదులు
- ఆందోళనలో విద్యార్థినులు
- చెరువును తలపిస్తున్న పాఠశాల ఆవరణ
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



పాఠశాల వరండాలో..

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యమని.. అందుకు కోట్లాది రూపాయాలు ఖర్చు చేస్తున్న పాలకలకు శిథిలావస్థకు చేరిన పాఠశాలల భవనాలు కనిపించడం లేదా అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మన ఊరూ.. మన బడి అని.. ప్రస్తుత ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో.. లక్షలు ఖర్చు చేస్తున్నా పాఠశాలల దుస్థితి మాత్రం మారడం లేదంటున్నారు. తరగతి గదుల పైకప్పులు పెచ్చులూడి విద్యార్థులు గాయాలపాలవుతున్నా పట్టించు కొనే నాథుడే లేడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ -అమరచింత



పెచ్చులూడిన తరగతి గది

అమరచింత పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల తరగతి గదులు శిథిలావస్థకు చేరి పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయని విద్యార్థినులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 6 నుంచి పదో తరగతి వరకు కొనసాగుతున్న ఈ పాఠశాలలో 230 మంది విద్యార్థినులు చదువులు కొనసాగిస్తున్నారు. పాఠశాల లో మొత్తం 6 గదులు ఉండగా అందులో ఒక గది స్టాఫ్‌రూంగా వినియోగిస్తున్నారు. మిగితా 5 గదులలో తరగతులు నిర్వహిస్తున్నారు. కాగా రెండు గదులు శిథిలావస్థకు చేరి పైకప్పు పెచ్చులు ఊడి పడి విద్యార్థినులకు గాయాలైన సంఘటనలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల మరమ్మతులకు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం రూ.8.30 లక్షలు మంజూరు చేసింది. మరమ్మతు పనులు చేపట్టిన వారు బిల్లులు రావడం లేదని మధ్యలోని పనులు నిలిపి వేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో రెండు గదుల్లో అధికంగా పెచ్చులు ఊడి పడుతుండడంతో ఆందోళనతో ఉపాధ్యాయులు వాటిని మూసి వేశారు. ఆ రెండు తరగతుల విద్యార్థినులను స్టాఫ్‌రూం, వరండాలో కూర్చోబెట్టి పాఠాలు బోధిస్తున్నారు. దీనికి తోడు వర్షం కురిస్తే పాఠశాల ఆవరణలోకి నీరు చేరి చెరువును తలపిస్తుందంటున్నారు. సరిపడ తరగతి గదులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరగతి గదుల మరమ్మతుల గురించి ప్రజా ప్రతినిధులకు, సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం లేదని విద్యార్థినుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఎప్పుడు ఏమవుతుందోనని భయాందోళనతో విద్యార్థినులు కుబిక్కుమంటూ చదువులను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అలాగే పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు శారద తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తరగతి గదులు మరమ్మతు చేపట్టడంతో పాటు ఉపాధ్యాయులు నియమించి విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

అమరచింత ప్రభుత్వ ఉన్నత బాలిక పాఠశాలలో తరగతి గదులు శిథిలావస్థలో ఉన్న విషయమై కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం. శిథిలావస్థలో ఉన్న గదులను పూర్తిగా తొలగించి కొత్తగా నిర్మించాలని ప్రతిపాదనలు పంపించాం. ఈ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల నిధుల 8.30 లక్షలు మంజూరయ్యాయి. ఆ నిధులతో పాఠశాల విద్యా కమిటీ ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. మొదటి విడతగా చేసిన పనులకు బిల్లులు రాక పోవడంతో వారు పనులు నిలిపి వేశారు.

-ఎంఈఓ. భాస్కర్ సింగ్



పాఠశాల ఆవరణలో నిలిచిన వర్షపు నీరు(ఫైల్)

దుండగులను బహిరంగంగా శిక్షించాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మీ

నవతెలంగాణ -వనపర్తి రూరల్



వనపర్తిలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేస్తున్న ఐద్వా నాయకులు

కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై అత్యాచారం, హత్యకు పాల్పడ్డ దుండగులను బహిరంగంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మీ డిమాండ్ చేశారు. జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్యకు నిరసనగా ఆదివారం ఐద్వా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ హత్యలు, హత్యాచారాలు, దాడులు పెరిగిపోతున్నాయని మహిళలకు రక్షణ కల్పించ డంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా మత్తు పదార్థాలకు అలవాటు పడి చిన్న పిల్లలు, వృద్ధులని చూడకుండా అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్యూటీలో ఉన్న డాక్టర్లపై దాడులు చేస్తూ ప్రాణాలు తీస్తుంటే నిర్భయ, దిశ, ఫోక్సో చట్టాలు ఉన్నా బాధితులకు న్యాయం జరిగే పరిస్థితి లేదన్నారు. ఇలాంటి ఘటనల్లో ప్రభుత్వాలు ఎవరినో ఒకరిని బాధితుడిగా తెరపై చూపిస్తూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. కలకత్తా దోషులను కఠినంగా శిక్షించకుంటే దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల, ఉమా, రేణుక, సుగుణమ్మ, యాదమ్మ, ప్రసన్న, శివమ్మ, రేణుక, లలిత, భాను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, బీసన్న, ప్రజా నాట్యం మండలి జిల్లా అధ్యక్షుడు రా ములు, మద్ది లేటి, గంధం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో నిరసన ప్రదర్శన చేస్తున్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు

దోషులను కఠినంగా శిక్షించాలి

అమరచింత: కలకత్తాలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం, హత్యకు పాల్పడ్డ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం అమరచింతలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కె.రాఘవ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలపై ఏ మాత్రం స్పందించ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. దోషులను వెంటనే శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రత్యుష్, అవినాష్, డీవైఎఫ్ఐ మండల నాయకులు చంటి, రవి, సురేందర్, తిరుమల శ్రీనివాసులు, మూర్తి, తది తరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి



వదూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి పాల్గొన్నారు. వల్లపురెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన బాబు సాగర్ కుమారుడు శ్రవణ్ కుమార్ వివాహ వేడుకల్లో, పెబ్బేర్ అంగన్వాడి టీచర్ రాధ కుమారుడి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, వేణుగోపాల్, యుగంధర్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మృత్యువుతో పోరాడి ఓడిన దీక్షిత

నవతెలంగాణ-ఆత్మకూరు



శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డువద్ద ఈనెల 15న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆత్మకూరు పట్టణానికి చెందిన చిన్నారి దీక్షిత ఆదివారం మృతి చెందింది. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడ్డ దీక్షితను శంషాబాద్ లోని ప్రైవే ట్ ఆసుపత్రి చేర్పించారు. వైద్యానికి చాలా డబ్బులు ఖర్చు వుతుందని వైద్యులు తెలపడంతో తల్లి వివిధ ఆత్మకూరు వాట్సప్ గ్రూపుల్లో సాయం కోరగా, చాలా మంది సహాయం అందించారు. కానీ మూడు రోజులు మృత్యుతవుతో పోరాడిన దీక్షిత ఆదివారం తుది శ్వాస విడిచింది. దీంతో ఆత్మకూరు పట్టణవాసులు దిగ్భ్రాంతి చెందారు. ఆదివారం సాయంత్రం దీక్షిత అంత్యక్రియలు నిర్వహించారు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి



వనపర్తిలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ -వనపర్తి రూరల్

సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఆదివారం కలెక్టర్ కార్యాలయల సముదాయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడు మేఘారెడ్డి పాల్గొని అదనపు కలెక్టర్ ఎం.నగేష్‌తో కలిసి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజనుల హక్కులకై పోరాడిన మహాయోధుడు పాపన్న గౌడ్ అని ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బహుజనులకు అందేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ వామన్‌గౌడ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు : పట్టణంలోని సుభాష్ చౌరస్తాలో గౌడసంఘం ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న మొట్టమొదటి బహుజన వీరుడన్నారు. నాటి పాలకుల నిరంకుశ పాలనపై యుద్ధం చేసిన యోధుడు, రాచరికపు దోపిడీని వ్యతిరేకించిన ధీశాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ పార్వతి మహేందర్ గౌడ్, మాజీ మహిళ సమైక్య అధ్యక్షురాలు జ్యోతి, మండల అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు రామన్ గౌడ్, మాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, బస్వరాజు గౌడ్, టీచర్ నరసింహాగౌడ్, వజగౌని వెంకటయ్య గౌడ్, బన్యాదిపురం మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్, కంచిరవు పల్లి శ్యామ్ సుందర్ గౌడ్, కోటేశ్వర్ గౌడ్, బలగౌడ్, రామన్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్లలో..

వీపనగండ్ల: మండల కేంద్రంలో తెలంగాణ కల్లుగీతా కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు వెంకటేశ్వర గౌడ్, జితేందర్ గౌడ్, రామన్‌గౌడ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ ఔరంగాజేబ్ సంస్థానాన్ని నేల మట్టం చేసి 22 కోటల నిర్మించి 30 సంవత్సరాల పాటు పరిపాలించడంతో పాటు గోల్కొండ కోటను ఏడున్నర సంవత్సరాలు ఏలిన యోధుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్ రెడ్డి, నాయ కులు లక్ష్మణ్, వెంకన్న గౌడ్, రాముడు, వంశీ, ప్రభు, టైలర్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

సంగినేనిపల్లిలో..

వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో గ్రామ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సంఘం నాయకులు సత్యనారాయణ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రామ చంద్ర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో..

అమరచింత: మున్సిపాలిటీలో కల్లుగీతా సహకార సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లుగీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు అశోక్ గౌడ్, ఉపాధ్యక్షుడు కమలాకర్ గౌడ్, నరసింహులుగౌడ్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నరసింహులుగౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి తెలంగాణ ప్రాంతంలో 32 కోటలను జయించిన మహా యోధుడని ఆయన బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని కొనియాడరు. పాపన్న గౌడ్ ఆశయాలకై అందరము కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత సహకార సంఘం నాయకులు కమలాకర్ గౌడ్, రామన్ గౌడు, పురుషోత్తం గౌడ్, అంజన్ గౌడ్, చిన్న రాజు గౌడ్, కేశవులు గౌడ్, రాజేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

మదనాపురంలో..

మదనాపురం: మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల అధ్యక్షుడు అక్కల మహదేవన్ గౌడ్ మండల గౌడ నాయకులతో కలిసి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం, చట్టాలు లేని రోజుల్లోనే సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడారన్నారు. మొఘల్ సైన్యాన్ని ఎదిరించిన వీరుడు పాపన్న అని కొనియాడారు. అనంతరం గౌడ కులస్తులను మండల కాంగ్రెస్ నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రాములు గౌడ్, జనార్దన్ గౌడ్, సురేందర్ గౌడ్, నరసింహ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నాగన్న యాదవ్, వడ్డే కృష్ణ, ఖాజా మైనొద్దీన్, తూము విజయ్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులో నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు



వీపనగండ్లలో నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు



మదనాపురంలో నివాళులర్పిస్తున్న నాయకులు



సంగినేనిపల్లిలో నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | ఆగస్టు 19, 2024 | www.navatelangana.com



కల్వకుర్తి టౌన్..

నియోజకవర్గ అభివృద్ధికి.. కిష్టారెడ్డి ఎంతో కృషి చేశారు

- మున్సిపల్ చైర్మన్ సత్యం

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి ఎడ్మ కిష్టారెడ్డి ఎంతగానో కృషి చేశారని ఆయన తనయుడు, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా, వైఆర్ఆర్ కాంప్లెక్స్‌లో మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి నాల్గవ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యంతో పాటు పలువురు ముఖ్య నాయకులు కిష్టారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిక్షణం ప్రజా సమస్యల పరిష్కారానికి కిష్టారెడ్డి పరితపించే వారన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంతో పాటు నియోజకవర్గంలో విద్యుత్ సబ్ స్టేషన్లు అత్యధికంగా తీసుకురావడంలో ఆయన కృషి ఎప్పటికీ మరువలేమన్నారు. కిష్టారెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు. అనంతరం పలువురు ముఖ్య నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కృష్టారెడ్డి విగ్రహాన్ని నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహిద్, కౌన్సిలర్స్ సూర్యప్రకాష్ రావు, తాహెర్ అలీ, మాజీ వైస్ ఎంపీపీ కొందూరు గోవర్ధన్, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, కరెంటు రాజు, భావాండ్ల మధు, జీహెచ్ఎం సర్దార్, పరకాల భాస్కర్ రెడ్డి, గోపాల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



వెల్దండ..

వెల్దండ : కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి వర్ధంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కల్వకుర్తికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రఘు రామయ్య, మాజీ జడ్పీటీసీ జంగయ్య మాజీ వైస్ ఎంపీపీ ఐజాక్, మాజీ ఎంపీటీసీ శేఖర్ ముదిరాజ్, చల్లా మధుసూదన్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లింగం, అడ్వకేట్ లింగన్న, యువ నాయకులు జంగిలి ఆనంద్, రవికుమార్ గౌడ్, మీసాల రాజు, ఈదులపల్లి శ్రీనివాస్, మహేష్, బాలస్వామి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి



నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండల పరిధిలోని చేగుంట గ్రామంలో ఆదివారం నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాని ఉంచి ఘన నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతు దేశానికి ఎంతో త్యాగం చేశారని ఆయన చేసిన సేవలను ధీరత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ గాలి రాజు, నేతాజీ యువజన సంఘం తాత్కలిక అధ్యక్షుడు అనిమోని రాము, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, సంయుక్త కార్యదర్శి సుమంత్, గ్రామ యువ కులు మారేపల్లి వివేక్ రెడ్డి, గోసుల శివ, సత్యం, గోపి, కొప్పెట రాము, సాయి, రాము, గ్రామస్తులు పాల్గొన్నారు.

హజ్ యాత్రకు ఆన్‌లైన్ దరఖాస్తు

- జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి 2025లో హజ్ యాత్రకు వెళ్ళదలచిన యాత్రి కులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్ కోరారు. ఆదివారం జిల్లా హజ్ సొసైటీ కార్యాలయంలో జిల్లా సమావేశం నిర్వహించారు. ఆఫ్‌లైన్‌లో కాకుండా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాల్సి ఉంటుందన్నారు. 2025 హజ్ యాత్ర కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు సెప్టెంబరు 9 వరకు చేసుకోవాలన్నారు. పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డ్, పాన్‌కార్డ్ వంటి సర్టిఫికెట్లు జతపరచాల్సి ఉంటుందన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు దారులు ఏమన్నా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి నాగర్‌కర్నూల్ లోని జిల్లా హజ్ సొసైటీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ప్రతి రోజూ ఉదయం 11గంటల నుండి 1గంటల వరకు సంప్రదించాలని కోరారు. సెప్టెం బర్ 9 దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ అని తెలిపారు. హజ్ యాత్రకు వెళ్ళ దలిచినవారు వారి పాస్‌పోర్టు వ్యాలిడిటీ 15 జనవరి 2026 వరకు ఉండా లని సూచించారు. పూర్తి వివరాల కోసం జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని వారు సూచించారు. కార్యక్రమంలో హజ్ సొసైటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ హఖ్, కార్యదర్శి అలహాజ్ ఇబ్రహీం, అమీర్ అహ్మద్, నయీమ్ ఖాన్, ఎజాస్, సలీం, తాహెర్‌లతోపాటు జిల్లా ప్రచార కార్యదర్శి నూరుల్ హక్ పాల్గొన్నారు.

జూపల్లి బాలస్వామి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-వెల్దండ

ఉమ్మడి వెల్దండ మండల పరిధిలోని జూపల్లి గ్రామానికి చెందిన ఆరెకంటి బాలస్వామి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. బాలస్వామి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ యాదవ్ పరామర్శించి ఓదార్చారు. అనం తరం ఆయన కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

అలాగే సింగిల్ విండో చైర్మన్ ఉడుతల భాస్కర్ రావు బాలస్వామి కుటుంబాని పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు . బాలస్వామి మృతదేహానికి పులమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అలీ, వెంకటయ్య యాదవ్, మైబు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



మూడో విడత రుణమాఫీ పట్ల హర్షం

- ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

నవతెలంగాణ-తిమ్మాజిపేట

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడో విడత రుణమాఫీలో భాగంగా రెండు లక్షల మాఫీ చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎంతో ఆనందంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ ముబారక్, ముసలి దామోదర్ రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కూచుపుల్ల రాజేష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు. గతంలో మాట ఇచ్చిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు మొన్న లక్ష రూపాయల రుణమాఫీ, లక్షన్నర రుణమాఫీ, ఇప్పుడు రెండు లక్షలు రుణమాఫీ చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నా రు. ఈ కార్యక్రమంలో దేవస్వామి, రావుఫ్, హర్షవర్ధన్ రెడ్డి, మాధవులు, శ్రీరాములు, వట్టెపు వెంకటయ్య, కాజా దోమ, వెంకటేష్, ఎల్లారెడ్డి, చంద్రమౌళి, సత్యం, జంగయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు కలుషితం.. ప్రాణాలకే ప్రమాదం

- అనారోగ్యం పాలవుతున్న ప్రజలు
- పర్యవేక్షణ కరువు
- పట్టించుకోని అధికారు

మండల కేంద్రంతో పాటు పల్లెలు, తండాలని తేడా లేకుండా కలుషితమైన తాగునీరే సరఫరా అవుతుంది. పైప్‌లైన్ల లీకేజీలు, గేట్ వాల్ల వద్ద గుంతలతో నీటి వనరులు మురికిగా మారుతున్నాయి. వర్షాకాలం సమయంలో మురికి నీరు ఎక్కువగా కలుషితమైన తాగునీరు సరఫరా ఉంటుంది. నెలలు, సంవత్సరాలు అవుతున్న ఈ సమస్య పరిష్కారం కావడం లేదు. ఈ నీరు తాగి ప్రజలు జ్వరాలు, విరేచనాలు తదితర రోగాల బారిన పడుతున్నారు. తక్షణం చర్యలు తీసుకోకుంటే ప్రజల ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉంది. గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై నవతెలంగాణ ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-ఉప్పునుంతల

వాతావరణంలో వచ్చిన మార్పులతో పాటు మండలం లో సీజనల్ వ్యాధులు ఒకవైపు ప్రబలుతుంటే మరోవైపు నీటి కలుషితంతో మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజ లు అవస్థతకు గురవుతున్నారు. మండల కేంద్రంతో పటు గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ పైపులైన్ల నుంచి తాగు నీటిని సరఫరా చేసే నీరు లీకేజీ అయి కలుషితంగా మారు తోంది. ప్రజలకు తాగునీటి అవసరాల కొరకు ఏర్పాటు చేసి న ఓవర్ హెడ్ నీటి ట్యాంకులు 52 ఉన్నాయి. మిగతా కొన్ని మినీ ట్యాంకులు ప్రజల తాగునీరు సౌకర్యాల కొరకు ఏర్పా టు చేశారు. కానీ ఎక్కడ వాటర్ ట్యాంకులను నెలల తరబడి శుద్ధి చేయకుండానే అపరిశుభ్రంగా మారి నాచు, వంద్రు పేరుకపోయి, వాటర్ ట్యాంక్ లోపల కొన్ని వాటికి నిచ్చన లేకుండా, పైకప్పు మూతలు అమార్చకుండా గాలికి వదిలే శారు. వాటర్ ట్యాంకులలో నీరు నిల్వ ఉన్నప్పుడు గ్రామాల్లో కోతులు, పక్షులు వాటర్ ట్యాంక్‌లోకి ప్రవేశించి నీటిని తాగు తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ మొల్గర గొల్ల వాగు బ్రిడ్జిపైన ఉన్న పైపు నెలల తరబడి లీకేజీ అవుతోంది. ఈ బ్రిడ్జిపై నుండి అధికారులు, పాలకు లు రాకపోకలు కొనసాగిస్తుంటారు. అయినా ఎవ్వరికి పట్టిం పు లేనట్లుగా చూసి చూడనట్లు నిర్లక్ష్యం వహిస్తుంటా రు. మండల కేంద్రంలో బీసీ హాస్టల్ వసతి గృహం దగ్గర గ్రామ ప్రజల కొరకు మంచినీటి ట్యాంకి లీకేజీలతో నిత్యం నీరు కిందికి జాలువారి పాచితో అపరిశుభ్రంగా దర్శనమి స్తుంది. దీని కారణంగా ట్యాంక్ కింది భాగంలో నీరునిల్వ ఉండి మురుగు నీరుగా మారి దోమలు, ఈగలకు నిలయం గా మారాయి. రాత్రి వేళలో పక్కనే ఉన్న హాస్టల్లో సంచరిం చి హాస్టల్ పిల్లలు వీటి కారణంగా రోగాల బారిన పడే అవకాశం ఉంది. అధికారులు లీకేజీ పైపులు, వాటర్ ట్యాం కు లీకేజీలను ఎలాంటి మరమ్మతులు, రెండు వారాలకు ఒక్కసారి వాటర్ ట్యాంకులను శుద్ధి చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఏ మాత్రం పట్టింపు చర్యలు నోచుకోకుండా చూసి చూడనట్లు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని ప్రజలకు నాణ్యమైన తాగునీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.





ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నాం..

తాగునీరు కలుషితం కాకుండా ఎప్పకటిప్పుడు చర్య లు తీసుకున్నాం. వానకాలం కనుక వాటర్ ట్యాంక్‌లు పది రోజులకు ఒకసారి వాటర్‌మెన్‌తో శుభ్రం చేసి, బ్లీచింగ్ పౌ డర్ కలిపి తాగునీరు ప్రజలకు సరఫరా చేయాలని, గ్రామ కార్యదర్శులకు సూచించాం. లీకవుతున్న వాటర్ ట్యాంకి మరమ్మతులు మూడు రోజుల కింద పూర్తి చేశాం. మిషన్ భగీరథ పైపు లీకేజీ మరమ్మతులు చేపడుతాం.

– సాయికృష్ణ, మిషన్ భగీరథ ఏఈఈ

కలుషితం లేని తాగునీరు అందించాలి..

వర్షాకాలం సీజన్‌లో వ్యాధులు వ్యాప్తి చెందుతున్న ఈ సమయంలో మిషన్ భగీరథ అధికారులు, గ్రామ కార్యద ర్శులు నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు కలుషితం లేని తాగునీరు అందించి ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి హాని కలగకుండా చర్యలు తీసుకోవాలి. ఓవర్ హెడ్ ట్యాంకుల పైన మూతలు, నిచ్చెనలు ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమై న తాగునీటిని సరఫరా చేయాలి.

– చింతల నాగరాజు,
సీపీఐ(ఎం) మండల కార్యదర్శి

సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శం

- కలెక్టర్, ఎమ్మెల్యే

నవతెలంగాణ-కందనూలు

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కలెక్టర్ బాదావత్ సంతోష్,ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డిలు అన్నారు. నేటి సర్వాయి సర్దార్ పాప న్న గౌడ్ 374వ జయంతి సందర్భంగా ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా పట్టణం లోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్యే సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమం లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖాజా నిజం అలీ అప్సర్, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రావు, సహాయ బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీరాములు, జిల్లా గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ప్రసాద్ గౌడ్, నారాయణ గౌడ్ వెంకటయ్య గౌడ్, శివయ్య గౌడ్, సంజీవ్ గౌడ్, నేతాజీ గౌడ్, వీరేందర్ గౌడ్, హరీష్ గౌడ్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రాష్ట్ర నాయకుడు జట్టి ధర్మరాజు, గౌడ్ అన్నల సంఘ నాయకులు బీసీ వెల్ఫేర్ కార్యాల య సిబ్బందిపాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతిని పురస్కరించుకొని కొల్లాపూ ర్ పట్టణ వీధుల గుండా ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వ హించి ఎన్టీఆర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ, గ్రామాల గౌడ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కందనూలు..



కొల్లాపూర్ రూరల్..

వెల్దండ : మండల పరిధిలోని కంటోన్‌పల్లి, కుప్పగాండ్ల గ్రామంలో ఆదివారం విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రో ల్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్‌లు గౌడ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కుప్పగండ్లలో నిర్వహించిన సర్దార్ పాపన్న విగ్రహావిష్కరణలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఉప్పల వెంకటేష్ లు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు మట్ట వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పెద్ది రామకృష్ణ, మట్ట పరమేష్, చే గౌడ్, కొంటోనిపల్లి గౌడ సంఘం నాయకులు మట్ట అంజ య్య గౌడ్, జంగయ్య, సురేష్, హరీష్, సతీష్, మధు, సురేష్, మల్లేష్, నాగేష్, అంజనేయులు, బద్రి, దశర థం, గుండాల, హరికృష్ణ, రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల కేంద్రంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతిని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట అనంత రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు మడ్డి తిరుపతయ్య గౌడ్,అంతటి మల్లయ్య గౌడు, అంతటి సాయినాథ్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, వెంకటయ్య గౌడ్, రామస్వామి గౌడ్,కౌకుంట్ల శ్రీనివాస్ గౌడ్, నరేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, గణేష్ గౌడ్, ఎడ్ల శేఖర్ గౌడ్, మడ్డి శ్రీనివాస్ గౌడ్, ఉమామహేశ్వర డైరెక్టర్ లక్ష్మయ్య, గ్రామ నాయకులు రామచంద్రయ్య, కదిరే బక్కయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండలంలోని కొండూరు గ్రామం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక మంలో గౌడ సంఘం గ్రామ అధ్యక్షులు వెంకట్ రాములు గౌడ్, ఎల్ల గౌడ్, పలస రవి, వసంత, విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ జయంతిని గౌడ సంఘం ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక మంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు నాగరాజు గౌడ్, వేణుగోపాల్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చంద్రమౌళి గౌడ్, తిరుపతయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



వెల్దండ..



ఉప్పునుంతల..

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో కందనూలు క్రీడాకారులు సత్తా

నవతెలంగాణ-కందనూలు

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో కందనూలు క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ సోలపో గుల స్వాములు అన్నారు. ఆదివారం మెదక్ జిల్లాలోని ఇందిరాగాంధీ స్టేడియం లో నిర్వహించిన 10వ తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ మెన్, ఉమెన్, అండర్-23, అండర-12 విభాగాల్లో జిల్లా క్రీడాకారులు ఎస్.బుచ్చమ్మ షాట్ పుట్ అండర్- 23 విభాగంలో స్వర్ణ పతకం, డిస్కస్ త్రోలో స్వర్ణ పతకం, నేరెళ్ల అనూష ఉమెన్ విభాగంలో 10,000 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకం, 5000 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం, సరిత షాట్ పుట్ ఉమెన్ విభాగంలో కాంస్య పతకం, శృతి అండర్-23 100 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం, శ్రీను 1500 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకం, మనీష్ చౌదరి 5000 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకం, గణేష్ 100 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో జిల్లా క్రీడాకారులు అత్యధిక పతకాలు సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. సమయాన్ని వృధా చేయకుండా క్రమశిక్షణతో సాధన చేస్తే లక్ష్యాన్ని చేరుకోవచ్చని తెలిపారు. లక్ష్యసాధన కోసం క్రీడాకారులు నిరంతరం శ్రమించాలని సూచించారు. జిల్లా క్రీడాకారులకు అథ్లెటిక్స్ అసోసియేషన్ ఎల్లప్పు డు అండగా ఉంటుందని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లా పేరును ముందు స్థాయిలో నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ విజేందర్ యాదవ్, సెక్రటరీ డాక్టర్ సోలపోగుల స్వాములు, జైన్ సెక్రటరీ పరశురాముడు, వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి యాదవ్, స్టేట్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



అన్నాచెల్లెళ్ల అనుబంధం రక్షాబంధన్

నవతెలంగాణ-బిజినేపల్లి

రక్షాబంధన్ అనే పండుగ సోదరీ సోదరుల మధ్య అనుబంధానికి గుర్తుగా జరుపుకునే పండుగ. రాఖీ అనగా రక్షించడమని అర్థం. ఈ పండుగలో సోదరీ సోదరుల శ్రేయస్సును కోరుతూ రాఖీ కడితే సోదరుడు సోదరిని రక్షిస్తాడని వాగ్దానం చేసినట్లు గుర్తుగా ఈ పండుగను వారివారి మధ్య అనుబంధా న్ని తెలియజేసే పండుగ. శ్రావణ పూర్ణిమనే రాఖీ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి పేర్లతో పిలుస్తారు. వాస్త వానికి భారతదేశంలో రాఖీ పౌర్ణమి లేదా రక్షాబంధ న్ ఎప్పుడు ప్రారంభమైందో ఎలా ప్రారంభమైందో తెలిపే నిర్దిష్టమైన సాక్షాలు లేవు కానీ, అలెగ్జాండర్ భార్య రుక్సానా రాజు పురుషోత్తముడిని తన సోదరు డిగా భావించి రాఖీ కడుతుంది. విశ్వ విజేతగా నిలవాలని తపనతో గ్రీకు యువరాజు అలెగ్జాండర్ క్రీస్తుపూర్వం 326లో భారతదేశంపై దండెత్తించాడు . ఆ క్రమంలో బ్యాక్టీరియన్ యువరాణి అయిన రుక్సాన వివాహం చేసుకుంటాడు. ఆ వివాహ బంధం ద్వారా మధ్య ఆసియాలో ముఖ్యం జీలం చినాబ్ నదుల మధ్య ఉన్న రాజ్యాలను జయించి అలెగ్జాండర్ ఆ రాజులపై యుద్ధం ప్రకటించాడు. పురుషోత్తముడిపై దండెత్తి రావాలని అలెగ్జాండర్ను అంబి ఆహ్వానించాడు. దీంతో జీలం నది ఒడ్డున పురుషోత్తముడు అలెగ్జాండర్ సేవలతో యుద్ధానికి సిద్ధమవుతున్నాడు. పురుషోత్తముడి పరాక్రమాల గురించి తెలుసుకున్న అలెగ్జాండర్ భార్య రోక్సానా ఆయనను తన అన్నలా భావించి రాఖీ కడుతుంది. యుద్ధంలో తన భర్త అలెగ్జాండర్ ఓడిపోతే చంపవ ద్దని కోరుతుంది. దీంతో అలెగ్జాండర్ చంపే అవకా శం చిక్కిన తన చేతికున్న రాఖీ చూసి పురుషోత్తము డు వినిపించుకుంటాడు. ఈ విధంగా అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా ఈ రాఖీ పండుగను జరు పుకున్న సాంప్రదాయం, అలాగే నేడు వస్తున్న వివిధ రకాల రాఖీల వల్ల డబ్బు వృధా అవుతుందే తప్ప గత 25ఏళ్లలో ఉన్న రాఖీలు పూలతో, పత్తితో చేసిన రాఖీలు అందంగా ఉండేవని ప్రజలు భావిస్తున్నారు.



కళకళలాడుతున్న రాఖీ విక్రయ కేంద్రాలు



నవతెలంగాణ-అచ్చంపేట

అన్నా, చెల్లెళ్ల అపురూప బంధానికి ఆనందమైన పండుగ రాఖీ పండుగ. సోమవారం రాఖీ పండుగ సందర్భంగా పట్టణంలో విచ్చలవిడిగా రాఖీ విక్రయ కేంద్రాలు వెలిశాయి.మహిళలతో రాఖీ విక్రయ కేంద్రాలు కళకళలాడు తున్నాయి . ప్రతి ఇంట్లో రాఖీ పండుగ జరుపుకునే ఆనవాయితీ ఉంటుంది. దీంతో ప్రతి ఒక్కరు రాఖీలు కొనుగోలు చేస్తుంటారు. దీని ఆసరాగా చేసుకున్న రాఖీ విక్రయ దారులు అధిక ధరలకు విక్రయిస్తూ సామాన్య ప్రజలను దోపిడీ చేస్తున్నారు.

గుట్టమట్టిని తరలించు వాహనాలు పట్టివేత



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని నర్సాయిపల్లి గ్రామంలో గల పెద్ద మట్టి దిబ్బను / గుట్టను తవ్వి మట్టిని తరలిస్తున్న మూడు టిప్పర్ వాహనాలను, ఒక జేసీబీ వాహనాన్ని స్థానికుల యొక్క విశ్వాస సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, పర్మిషన్ లేకుండా మట్టిని తరలిస్తున్న టిప్పర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ఎస్సై రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముందస్తుగా ఎలాంటి పర్మిషన్ లేకుండా మట్టిగుట్టను తవ్వు తున్నందుకు వనపట్ల గ్రామస్తుల సమాచారం మేరకు తమ పోలీస్ సిబ్బందితో వచ్చి సంఘటన స్థలానికి వెళ్లి వాహనాలు పట్టుకున్నామని, ఈ వాహనాలు అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడివని గ్రామస్తుల ద్వారా తెలిసిందని, ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై తెలిపారు.

టీఎస్ యూటీఎఫ్ సామాజిక సేవ ప్రశంసనీయం

- సీబీఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ
- బాధిత కుటుంబానికి రూ.6లక్షల చెక్కు అందజేత



నవతెలంగాణ-అచ్చంపేట

సంఘంలో సభ్యులు చనిపోతే ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం తీర్మానం చేసుకున్నారు. అచ్చంపేటకు చెందిన శ్రీనివాసులు అనే ఉపాధ్యాయుడు పది రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు. ఆదివారం పట్టణంలోని బాధిత కుటుంబ సభ్యులకు టీఎస్ యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి నుంచి రూ.6 లక్షల చెక్కును సీబీఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారు చేస్తున్న సామాజిక సేవను బాధ్యతను అభినందించారు. అనుకోకుండా కుటుంబ పెద్ద దిక్కు చనిపోతే ఆ కుటుంబ పరిస్థితి చాలా ఘోరంగా ఉంటుందని, అలాంటి సమయంలో సంఘం అండగా నిలబడడం గొప్ప విషయమన్నారు. కుటుంబ సంక్షేమ నిధికి తాను ప్రతిసారీ రూ.5వేలు విరాళంగా ఇస్తారని ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్, అధ్యక్షులు ఆర్. కృష్ణ, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కే.శంకర్, టీఎస్ యూటీఎఫ్ నాయకులు శేఖర్, వెంకటేశ్వర్లు, బాలరాజు, లక్ష్మణ్, శ్రీనివాస్, నెహ్రూ, ప్రసాద్ ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - అలంపూర్

అలంపూర్ సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం అలంపూర్ పట్టణంలోని కేవీపీఎస్ కార్యాలయంలో మండల కమిటీ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి బీ. నరసింహ, జిల్లా నాయకులు జీ.రాజు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఎన్నికైన నాయకులు వరద బాధితుల సమస్యలు పరిష్కరించలేదని, గత 30 నుంచి 40 సంవత్సరాలుగా అలంపూర్‌కు ఆర్ డీ ఎస్ నీళ్లు తీసుకురాలేక పోతున్నారని విమర్శించారు. మండలకేంద్రంలో నెలకొన్న సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించలేదని, రాష్ట్రం ఏర్పాటైన ఈ నియోజకవర్గ అభివృద్ధికి ఈ ప్రాంత నాయకులు కృషి చేయలేదని అన్నారు. ఈ నియోజక వర్గంలో వనరులు ఉన్న నియోజకవర్గ పారిశ్రామికంగా అభివృద్ధికి చెందలేదన్నారు.ఒకరిపై ఒకరూ ఆరోపణలతో కాలం గడుపుతున్నారని, మండల కేంద్రంలోని ఆయా వార్డుల్లో సీసీ బెడ్లు పూర్తి చేయలేదని ఆరోపించారు. రాబోయే కాలంలో ఈ సమస్యలపై సీపీఐ(ఎం) పోరాటాలకు సిద్ధం అవుతున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ(ఎం) పోటీ చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జీ.కె. ఈదన్న, మండల కమిటీ సభ్యులు బంగారు రఫీ, నాగరాజు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గొప్ప వీరుడు

- అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం వీరోచిత పోరాటం చేసిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీలో జిల్లా అధికారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న మొగలులను, గోల్కొండ నవాబులను ఎదిరించి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరవేసిన వీరుడని అన్నారు. సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అధికా రికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, జెడ్పీ సీఈఓ కాంతమ్మ, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ అధికారి సరోజ, కలెక్టర్ కార్యాలయ ఏ.ఓ. వీరభద్రప్ప, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళితుల పట్ల వివక్ష

- ఆలయంలోకి ప్రవేశించకుండా తాళం



నవ తెలంగాణ - క్రిష్ణా

ఈ ఆధునిక కాలంలోనూ అక్కడక్కడ కొన్ని చోట్ల దళితుల పట్ల వివక్ష , సామాజిక దురాచారాలు కొనసాగుతున్నాయి. ఇందుకు నిదర్శనం క్రిష్ణా మండలం ముడుమల్ గ్రామంలోని శ్రీ యాదవేంద్రస్వామి దేవాలయంలో దళి తులు పెళ్లి వేడుకలు. నారాయణపేట జిల్లాలోని కృష్ణ మండలం , ముడు మాల్ గ్రామంలో దళి తులు ఆలయంలోకి రాకుండ గుడి పూజారి అడ్డుకున్నట్లు గ్రామస్తులు తెలి పారు. ఆదివారం గ్రామంలోని శ్రీ యాదవేంద్రస్వామి దేవాల యంలో దళితులు పెళ్లి చేసుకోవాలని ఏర్పాట్లు చేసుకోగా దళితులు ఆలయా నికి వెళ్లారు. అయితే ఆలయ పూజారి దళితులకు ఆలయంలోకి ప్రవేశం లేదంటూ ఆలయానికి తాళం వేసుకుని వెళ్లిపోయారు. దీంతో దళితులు అక్కడ నిరసనకు దిగారు. చివరకు మూసి ఉన్న గుడి బయటనే పెళ్లి చేసుకుని నిరాశతో వెనుదిరిగారు. అయితే తక్కువ కులం వారు ఎవరు కూడా గుడి లోపలికి రారాదని ఈ గుడి మాకే సంబంధించినదని ఇక్కడ ఎవ్వరు పెళ్లిళ్లు గాని తమ మొక్కులు గాని తీర్చుకోవడానికి రారాదని , గుడి మైల పడు తుందని పూజారులు అంటున్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ గుడి మొత్తం ఒక ప్రభుత్వ ఉద్యోగి పైనే నడుస్తుందని ఆయన చెప్పిందే వేదం అని గ్రామ స్తులు తెలిపారు. ఈ ఘటనపై కుల నిర్మూలన పోరాట సమితి ఖండించారు. వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని లేనిచో పెద్ద ఎత్తున రాస్తారోకో, ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

నెంబర్ ప్లేట్ లేకుండా ..
వాహనాలు నడిపితే సీజ్ : ఎస్ఐ



నవతెలంగాణ - గట్టు

నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే సీజ్ చేయనున్నట్లు గట్టు ఎస్సై కేటీ మల్లేష్ ఆదివారొ ఒక ప్రకటనలో హెచ్చరించారు. మండల ప్రజలకు, విద్యావంతులకు, యువతకు, అన్ని పార్టీల నాయకులకు గత కొంత కాలంగా వివిధ రూపాలలో చెప్పినా ఎవ్వరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిం చకుండా ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నారని పేర్కొ న్నారు. మైనర్‌లకు వాహనాలు తోలేందుకు ఇస్తున్నారని, ట్రిపుల్ రైడింగ్, అతివేగంగా అజాగ్రత్తగా వెళ్ళడం, రోడ్లపైనే ఎక్కడ పడితే అక్కడ వాహ నాలను నిలిపి సామాన్య ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. కనీస అవగాహన లేకుండా వాహనాలను నడిపి రొడ్డు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. లైసెన్స్ లేకుండా, నెంబర్ ప్లేట్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ రైడింగ్, అతివేగంగా అజాగ్రత్తగా నడిపిన వారు చట్టాన్ని అతిక్రమించినట్లుగా భావించి కఠినమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

మొబైల్ షాప్ ప్రారంభం



నవ తెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలో నూతన మారుతి ప్రసన్న మొబైల్ షాప్‌ను ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. షాప్ యజమాని ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, సిద్రామప్ప, ఆలీ, సురేష్, కురుమన్న ధర్మ నాయుడు, వెంకటేష్ , ఆనంద్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్, నర్వలో మాజీ ఎమ్మెల్యే జయంతి

నవ తెలంగాణ - ఊట్కూర్ /నర్వ

ఊట్కూర్ మండలకేంద్రంలో మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కీర్తి శేషులు కొత్తకోట దయాకర్‌రెడ్డి 71 జయంతి వేడుకలను ఆ పార్టీ నాయకులు, అభిమానులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అలాగే నర్వ మండల కేంద్రంలో ఎమ్మెల్యే తనయుడు సిద్ధార్థ రెడ్డి, ఆయన అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బాల్ రెడ్డి , ఎల్కోటి జనార్దన్ రెడ్డి, మోహన్ రెడ్డి , నర్వ కృష్ణయ్య, జగన్మోహన్ రెడ్డి, ఆశి రెడ్డి,వెంకటేశ్వరరావు, శరన్, వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరావు, శ్రీనివాస్ రెడ్డి, ఆటో రఫీ, రాయుడు, రాములు గౌడ్, మల్లేష్ , దయాకర్ రెడ్డి అభిమానులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృత దేహానికి నివాళి

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని చింతరేవుల గ్రామానికి చెందిన అనిల్ కుమార్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి ఆయన స్వగృహం చేరుకుని పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.అలాగే గద్వాలటౌన్ కుంట వీధికి చెందిన నాయీ బ్రాహ్మణ సంఘం సెక్రటరీ వల్లూరు గోవర్ధన్ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి ఆయన పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నాయ కులు కురుమన్న భగీరథ వంశీ, ప్రభాకర్ గౌడ్ వీరేష్, అన్వర్, మోబిన్, దేవేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

28 క్వింటాళ్ల రేషన్ పట్టివేత



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నుంచి రాయచూరుకు బొలేరో వాహనంలో 28 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా నందిన్నె చెక్ పోస్టు వద్ద పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌రావు వెల్లడించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలానికి చెందిన డ్రైవర్ షరీఫ్, వీరేంద్ర, రవిలు కలిసి రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేటి తరానికి ఆదర్శం ..
సర్వాయి పాపన్న : కలెక్టర్


నారాయణపేటలో..

నవతెలంగాణ - నారాయణపేట

నేటి తరానికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆదర్శం అని, పేద, బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగులను ఐక్యం చేసుకొని ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోట జయించిన సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శమన్నారు. బడుగు, బలహీనవర్గాల ఐక్యత, సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, డీపీ ఆర్ఓ ఎంఏ రషీద్, మసూద్, ముస్తఫ, గౌడ సంఘం ప్రతి నిధులు సతీష్ గౌడ్, శ్యామ్ సుందర్ గౌడ్, రఘు రామయ్య గౌడ్, శంకర్ గౌడ్, నరసింహారాజు గౌడ్, జగదీష్ గౌడ్, బాల్‌రాజ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, గురునాథ గౌడ్, ఉమా పతిగౌడ్, భరత్ గౌడ్,వార్డెన్‌లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

సర్దార్ పాపన్న ఆశయాలను కొనసాగిద్దామని తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పీ. నరసింహగౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం మక్తల్ పట్టణంలోని స్థానిక పెద్ద చెరువు దగ్గర గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 374 వ జయంతి వేడుకలలో ఆయన పాల్గొని ముందుగా సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మొగల్ పాలకుల గుండెల్లో సింహ స్వప్నం వీరుడుగా సర్దార్ పాపన్న నిలిచాడన్నారు. గ్రామ దేవతల ప్రాధాన్యతను పెంచి తెలంగాణ సంస్కృతిని చాటిన మహావీరుడు అని ఆయన సేవలను కొనియాడారు. లండన్ విక్టోరియా మ్యూజియంలో శాశ్వత శిలాశాసనంతో ప్రత్యేకంగా పుస్తకాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. తెలంగాణ ప్రాంతాన్ని సర్దార్ పాపన్న 30 సంవత్సరాలు పాలించిన చరిత్ర ఉందని చెప్పారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని తన లక్ష్యాన్ని సాధించారన్నారు. రాజరిక పాలన ఎవరి సొత్తు కాదని నిరూపించిన బహుజన వీరుడు దళిత బహుజన ఆరాధ్య దైవం సర్దార్ పాపన్న అని అన్నారు. ఇలాంటి మహా వీరుడిని ప్రతి ఒక్కరూ కుల, మతాలకు అతీతంగా ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, మాజీ ఎంపీపీ బీ. చంద్రకాంత్ గౌడ్ , మాజీ వార్డు సభ్యుడు ఎల్. నరసింహగౌడ్, గౌడ సంఘం నాయకులు జగదీష్ కుమార్ , బీ. నాగరాజు గౌడ్ , గోపి గౌడ్ , సత్యనారాయణ గౌడ్ , సందపురం అశోక్ కుమార్ గౌడ్ , కిష్టయ్య గౌడ్ , కే. శ్రీనివాస్ గౌడ్, రామాంజనేయులు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ , సురేందర్ గౌడ్ , నీలా గౌడ్, మల్లికార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్

ఊట్కూర్ గౌడ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో 374వ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలకేంద్రంలోని మెయిన్ బజార్ హనుమాన్ మందిర్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ చరిత్రకారులో గొప్ప పోరాటతత్వి అని, మొగలుల హింసలపై తిరుగుబాటు చేసి గోల్కొండ కోటను జయించి సుస్థిర పాలనను అందించిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు . ఈ చరిత్రకారుడిని మన తెలంగాణ లోని ప్రతి పౌరుడు తెలుసుకోవలసిన అవసరం ఉందని , పాఠ్యాంశంలో చరిత్రకారుడి చరిత్రని చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉట్కూర్ గీత సంఘం సభ్యులు, శంకర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, జగదీష్ గౌడ్, బాలరాజు గౌడ్, వెంకటేష్ గౌడ్, నారాయణగౌడ్ శాంతు గౌడ్, నరసింహ రాజు గౌడ్, యుగంధర్ గౌడ్ నరసింహగౌడ్ నరేష్ గౌడ్, శీను గౌడ్ నవీన్ గౌడ్, నరేందర్ గౌడ్ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - నర్వ

నర్వ మండల పరిధిలోని రాయికోడు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం, గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్టు ఫోరం నర్వ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం పాటుపడిన మహానుభావుడు పాపన్న గౌడ్ అని ఆయన సేవలను కొనియాడారు. భారత దేశానికి స్వాతంత్ర్యం, తెలంగాణలో ఉన్న నిరంకుశ పాలనకు చరమగీతం పాడింది పాపన్ననే అని వ్యాఖ్యానించారు. సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిద్దమన్నారు. ఈ కార్యక్రమంలో రాయికోడు గ్రామ గౌడ సంఘం నాయకులు ,గ్రామ మాజీ ఉప సర్పంచ్ తాయన్న గౌడు, రాఘవేందర్ గౌడ్, సురేందర్ గౌడు, ముష్టిపల్లి రామాంజనేయులు గౌడ్, అంబేద్కర్ యువజన సంగం నాయకులు యేసేపు, సోలా వెంకటన్న, నౌసు వెంకటయ్య, నారి, గడ్డమీద శ్రీనివాసులు, జంగిటి కృష్ణయ్య ,బొలెరో చెన్నప్ప, కందుకూరి రాము, పురుషోత్తం, కోడిగుడ్ల రాజు, జంగిటి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.


మక్తల్‌లో..


నర్వలో..


ఊట్కూర్‌లో..

ఐ.కే.పీ వీ.ఓ.ఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

- వీఓఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్‌కుమార్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఐ.కే.పీ వీ.ఓ.ఏలను .. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని వీఓఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం గద్వాల జిల్లాలోని ప్రైవేటు హాల్‌లో ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు డ్యాం అంజి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీఓఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు హాజరై మాట్లా డుతూ వీఓఏలు గత 20 సంవత్సరాల నుంచి గ్రామీణ ప్రాంతాలలో పేద నిరుపేద మహిళలకు పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)ద్వారా ఆర్థిక పరమైన లావాదేవీలు జరిపిస్తూ వారి అభి వృద్ధికి తోడ్పాటును అందిస్తున్నారన్నారు. ప్రభు త్వం మహిళలకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన ప్రధా నంగా ముందుండి నడిపించేది వీ ఓ ఏలే నని, మహిళా శక్తి స్కీం కింద స్త్రీ నిధి రుణాలు, బ్యాంకు లింకేజ్ ద్వారా రుణాలు, ఇప్పించడం తిరిగి తగిన సమయానికి రికవరీ చేయించడం, వారికి లైవ్ మీటింగ్ జరపడం గ్రామంలో మహి ళలకు సంబంధించి అన్ని కార్యక్రమాలను ముందుండి నడిపించేది వీఓఏలని, నాటి నుంచి ఇప్పటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా గత ప్రభుత్వం కూడా వీవోఏలకు ఇచ్చిన హామీలని మరిచిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వీవోఏలు 15000 మంది పైచిలుకు నిరవధిక సమ్మెలు చేసిన సందర్భంగా 3900 వస్తున్న వేతనానికి రూ.1100 రూపాయలు కలిపి కేవలం రూ.5000 మా త్రమే చేసిందన్నారు. వీవోఏలు పని ఒత్తిడి, ఇతరత్రా సమస్యలతో ఆకస్మాత్తుగా మృతి చెందితే బాధిత కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని ఆవే దన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి భద్రత కల్పించా లన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు చెల్లిం చాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమ లు చేయాలని, వీఓఏలకు గ్రామ సంఘం నుంచి రూ. 3000 రూపాయలు చెల్లించాలన్నారు. జిల్లాలోని వీఓఏల సమస్యలు పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ , వీఓఏల సం ఘం జిల్లా అధ్యక్షులు డ్యాం అంజి, జిల్లా ఉపాధ్యక్షులు సం ఘాల తిమ్మప్ప, కార్యదర్శి కృష్ణవేణి, కోశాధికారి తిరు మల్, గట్టు మండల అధ్యక్షులు ప్రకాష్, సురేష్, జయన్న, శ్రీనివా సులు, మహేందర్, హను మంతు, వెంకట రామయ్య, జావీద్, రాధమ్మ, తులసి పాల్గొన్నారు.

డిమాండ్లు ..

కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి. సెర్ప్ ఉగ్యులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలి. వీఓఏలకు సెర్ప్ నుంచి ఐడీ కార్డులు ఇవ్వాలి. గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలి. హెల్త్ ఇన్సూరెన్స్, సాధారణ బీమా సౌకర్యం కల్పించాలి. అర్హత కలిగిన వీఓఏలను సీసీలుగా ప్రమోషన్ కల్పించాలి ప్రతి గ్రామ సంఘానికి డ్వాక్రా భవనం ఏర్పాటు చేయాలి.మహిళా సంఘాలకు పెండిం గ్‌లో ఉన్న పావలా వడ్డీ చెల్లించాలి. అకాలంగా మృతి చెందిన బాధిత కుటుం బాలకు ప్రభుత్వం నుంచి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.

మహిళలకు అండగా షీ టీమ్స్ : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా పరిదిలో మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలకు ప్రయాణాల్లలో, పని చేసే ప్రదేశాల్లో, ఇతర చోట్ల ఎదురయ్యే వివిధ రకాల వేధింపుల నుంచి రక్షణ కోసం షీ టీమ్స్ బృందాలు అన్ని వేళలా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఫిర్యాదులు తీసుకోవడం మొదలు పరిష్కారం చూపే వరకు మొత్తం ప్రక్రియలో బాధితుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతారని అన్నారు. బాధితులకు నిత్యం అండగా ఉండి ధైర్యం ఇస్తారని, నేరుగా షీ టీం బృందాలను కలిసి ఫిర్యాదు చేయాల్సిన పనిలేదని, జిల్లా షీ టీమ్ సెల్ నం. 8712670398 కు లేదా డయల్ 100, వాట్సాప్ క్యూ ఆర్ కోడ్ తదితర అనేక విధానాలలో ఫిర్యాదులు చేయవచ్చని అన్నారు. మహిళలు , పిల్లల పట్ల నేరాలను ముందుగానే గుర్తించిన ఇబ్బందికర ప్రాంతాలలో షీ టీమ్స్ ప్రతిరోజూ తమ పరిధిలో తనిఖీ చేస్తుందన్నారు.నిరంతర నిఘా ఉంటుందని, ఆడపిల్లలను, మహిళలను వేధించినా, అసభ్యకరంగా ప్రవర్తించినా, తిట్టినా, వారి ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసినా, సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేసినా, మిత్రులకు షేర్ చేసినా నేరంగా పరిగణించి, కఠిన శిక్షలు వేస్తున్నారొ షీటీమ్స్ కాలేజీల్లో, స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒకవేళ నిందితుడు మైనర్ అయితే అతడికి తల్లితండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహిళలు వేధింపులకు గురైతే వెంటనే డయల్ 100, షీ టీం నెంబర్ 8712670398 ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు. వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు.

కోదండరామ్‌ని కలిసిన ..
నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం



నవతెలంగాణ - ధరూర్

గవర్నర్ కోటాలో ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాంను నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం సభ్యులు హైదరాబాదులోని తార్నాక నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో విద్యాశాఖ మంత్రిగా అవకాశం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం అధ్యక్షుడు పాల్వాయి లక్ష్మీనారాయణ, టీటీయూ జిల్లా అధ్యక్షులు బుచ్చన్న, ఎన్ టీ ఎస్ ఎఫ్ ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్, టీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడికొండ ఈశ్వర్ , గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జిల్లా అధ్యక్షులు రాజు సాగర్, ఫ్లాష్ న్యూస్ జిల్లా కోఆర్డినేటర్ వినయ్ గౌడ్, నర్సింహులుగౌడ్ పాల్గొన్నారు.

శుభకార్యాలు, ప్రారంభోత్సవాల్లో..
బాసు హనుమంతునాయుడు



నవతెలంగాణ - గట్టు

మండలంలోని చమన్‌ఖాన్‌దొడ్డి గ్రామంలో కురువ మిట్టమీద హనుమంతు నూతన గృహప్రవేశంలో, మాచర్ల గ్రామంలో మాజీ సర్పంచ్ సిద్ద రామప్ప సోదరుడు సందీప్ నూతన మొబైల్ షాప్ ప్రారంభోత్సవాల్లో బీఆర్ఎస్ జిల్లా నాయ కులు బాసు హనుమంతు నాయుడు హాజరై శుభాకా ంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దెల బండ శేఖర్ నాయుడు, గోపాల్, భీమయ్య సురేష్, కామేష్ , నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు రక్షాబంధన్

- సోదరభావానికి ప్రతీక రాఖీ పండుగ
- పుట్టింటికీ బయలుదేరిన ఆడపడుచులు
- రాఖీల దుకాణాల వద్ద సందడి





నవ తెలంగాణ - నర్వ

అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగకు వేళైంది.ఏటా శ్రావణ మాస శుక్లపౌర్ణమి రోజు రాఖీపండుగ జరుపు కొంటారు. ఈ రోజు సోదరీమణులు తమ సోదరుల చేతికి రాఖీ కట్టి తమ ప్రేమానుబంధాలను చాటుకోవడం ఆనవాయితీ. సోదరులు తమకు ఎప్పుడూ రక్షణగా ఉంటామని బహుమతి రూపంలో చెల్లిస్తారు. హిందూ సంప్రదాయంలో దేశంలోనే అనేక ప్రాంతాల్లో ఈ పండుగను రక్షాబంధన్ పేరుతో జరుపుకొంటారు. రక్షాబంధన్ రోజు గ్రహదోషాలకు సంబంధించి నివారణలు పాటిస్తారు.రాఖీ పండుగ నేపథ్యంలో ఆడపడుచులు తమ పుట్టిళ్లకు బయలుదేరడంతో బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు సందడిగా మారాయి. కొనుగోళ్లతో వస్త్ర, బంగారు, మిఠాయి, రాఖీల దుకాణాల్లో సందడి నెలకొంది.

పండుగ ఇలా..

రాఖీ పండుగకు పూరాణాలు, ఇతిహాసాల్లో అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. ఇతిహాసాల ప్రకారం ద్రౌపది శ్రీకృష్ణుడి అన్నాచెల్లెళ్ల అనుబంధం అత్యంత గొప్పగా కనిపిస్తోంది. శిశుపాలుడిని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన శ్రీకృష్ణుడి చూపుడు వేలుకు రక్తం ధారగా కారుచుండగా అది గమనించిన ద్రౌపది తన చీరకొంగును చింపి కృష్ణుడి వేలుకు కట్టుకట్టి తన అత్మీయతను చాటుకుంది. ఇందుకు కృతజ్ఞతగా ద్రౌపదికి ఎల్లవేళలా రక్షణగా ఉంటానని శ్రీకృష్ణుడు హామీ ఇస్తాడు. ఆ ప్రకారం దుశ్శాసనుడి దురాగతం నుంచి ద్రౌపదిని కాపాడుతాడు. ఈ విధంగా అనాదిగా ఈ ఆచారాన్ని కొనసా గిస్తూ క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం సోదరీమణులు, సోదరులు శ్రావణమాసంలో రాఖీపండుగను జరుపుకొంటారు.

లక్ష్మీనారాయణులకు పూజ..

రాఖీ పండుగ రోజు లక్ష్మీనారాయణులను పూజిస్తే సంపద,ఆరోగ్యం పెరుగుతుందని నమ్మకం. అంతేకాకుండా కనకధార స్తోత్రం,విష్ణు సహస్ర నామాన్ని పారాయణం చేయడం ద్వారా లక్ష్మీదేవి, శ్రీ మహావిష్ణువు అనుగ్రహాన్ని పొందుతారు. ఫలితంగా ఇంట్లో సిరి, సంపదలు పొంగిపొర్లు తాయని విశ్వాసం. రాఖీ పండుగ రోజు సోదరులు, సోదరీ మణులు తమ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకుంటే జీవితంలో పురోగతి, దీర్ఘా యువు, కీర్తి, జ్ఞానం లభిస్తుందని శాస్త్రాల్లో చెబుతున్నాయి.

వివాహ వేడుకల్లో.. ఎమ్మెల్యే



నవ తెలంగాణ - ఊట్కూర్

ఉట్కూర్ మండలంలోని బిజ్వార్‌లోని ఆంజనేయస్వామి దేవాలయంలో నాగేష్‌గౌడ్ కూతురి వివాహానికి మక్తల్ నియోజవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడు కల్లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొక్కు శంకర్ జలాల్ తదితరులు పాల్గొన్నారు.